

# అడల్ట్స్ ఓన్లీ కథ A యోగం

సమయం రాత్రి పది గంటలైంది.

పిల్లల గదిలోకి వెళ్ళింది గౌరి.

ఇద్దరూ ఆదమరచి నిద్రపోతున్నారు.

పిల్లల్ని తృప్తిగా చూసుకుని దోమతెర సరిచేసింది.

హాల్‌లో లైట్ ఆఫ్ చేసి బెడ్‌రూమ్‌లోకి నడిచింది.

లాప్‌టాప్‌లో ఏకాగ్రతగా పనిచేస్తున్నాడు శివరామ్.

మరో పది నిమిషాల్లో పని పూర్తి చేసి కుర్చీలో నుండి లేచి ఆమె వైపు తిరిగి చూశాడు.

ఒద్దికగా పడుకుని ఉంది భార్య.

రాత్రిపూట హాయిని గొలిపే కాటన్ చీరలు ధరిస్తుంది గౌరి.

చాలామంది గృహిణుల్లా రాత్రిపూట నైటీ వేసుకోదామె.

పగటి పూట అయినా, రాత్రిపూట అయినా చీర కట్టుకోవడమే ఆమెకు అలవాటు.

పొందికగా ఉండే భార్య చీర కట్టు అతనికి ఆహ్లాదకరంగా అనిపిస్తుంది.

''నీకు రాత్రిపూట నైటీ వేసుకునే అలవాటుందా?'' పెళ్ళయిన కొత్తలో ఆమెను అడిగాడు.

''ఊహు! నైటీ వేసుకోవడం నాకిష్టం లేదు. ఇన్నాళ్ళు లంగా, ఓణీ వేసుకునేదాన్ని. ఇకనుండి చీర కట్టుకుంటాను'' అంది.

''థాంక్ గాడ్'' అన్నాడతను.

''ఎందుకు?'' విస్మయంగా అడిగింది.

''నా భార్య చీరకట్టుకోవడమే నాకిష్టం. ఒకవేళ నీకు నైటీ వేసుకునే అలవాటు ఉంటే ఈ సంగతి ఎలా చెప్పాలా అని మధనపడ్డాను. నాకిష్టమైన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ లేదా? అని నువ్వు ప్రశ్నిస్తావేమో అనుకున్నాను. ఈ విషయంలో మనిద్దరి అభిరుచి ఒకటే అయినందుకు సంతోషంగా ఉంది'' అన్నాడు.



మోహన్

తన చీర కొంగుతో ఆడుకుంటున్న భర్త వైపు నవ్వుతూ చూసింది.

పదేళ్ళు గడిచినా ఆనాటి తమ సంభాషణ అతనికి ఇంకా బాగా గుర్తుంది.

మంచం దగ్గరకు వచ్చాడు.

దిండు పక్కన ఉన్న పూలమాల తీసి ఆమె తలలో తురిమాడు.

విరబూసిన సన్నజాజి పూలు మనోహరమైన పరిమళాలు వెదజల్లుతున్నాయి.

భర్త వైపు చూసి నవ్వింది.

సాయంత్రం వస్తూనే పూలమాల కట్టి మంచం మీద ఉంచుతుంది గౌరి.

పడుకునే ముందు భర్త తన తలలో పూలు తురమడం ఆమెకు ఇష్టం.

కళ్ళలో ఆరాధన తొణికిసలాడుతుండగా పూలమాల తీసుకుని ఆమె జడలో అమర్చుతాడు శివరామ్.

పొడవుగా, ఒత్తుగా ఉండే తన జుట్టుపై భర్త చేయి కదలాడుతుంటే మధురమైన భావన కలుగుతుంది గౌరికి.

వారి పెళ్ళయి పదేళ్ళు గడిచింది.

అనుకూలమైన దాంపత్యం. పరస్పర అవగాహనతో, సహనంతో అర్థవంతమైన జీవనం గడుపుతున్నారు.

వదనంపై చెరగని చిరునవ్వుతో కనిపించే భార్యను చూస్తే అతని మనసు ఆనంద సాగరంలో సయ్యాటలాడుతుంది.

గౌరికి చేరువగా పడుకుని ఆమెను హత్తుకున్నాడు.

అతని విశాల వక్షంపై చుంబించింది.

ప్రతిరోజూ రాత్రిపూట కూడా స్నానం చేస్తుందామె. వాతావరణం బాగా చల్లబడి జోరున వర్షం కురుస్తున్నప్పటికీ రాత్రివేళ తప్పనిసరిగా స్నానం చేస్తుంది.

ఆమె శరీరం నుండి వచ్చే సువాసన హాయిని గొలుపుతుందతనికి.


అంతకుముందు అలవాటు లేకపోయినప్పటికీ గౌరీ సాహచర్యంతో అతను కూడా ఆమె పద్ధతులు అలవరచుకున్నాడు.

అహంకారం దరిజేరకపోతే మంచి అలవాటు అనేది ఎవరిని చూసి అయినా నేర్చుకోవచ్చు.

భార్య మెడ వంపులో గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

## డిమాండ్

**కొన్ని చిత్రాలు తారలకి కొత్త అవకాశాల్ని అందిస్తాయి. '36 చైనా టౌన్'లో నటించి అందర్నీ అలరించిన పాయల్ రోహత్గి చుట్టూ ఇప్పుడు అవకాశాలు తిరుగుతున్నాయి. ఈ అందాలభామ ఎక్స్‌పోజింగ్ విషయంలో ఎలాంటి పరిమితులు విధించకపోవడంతో నిర్మాతలు తమ కొత్త ప్రాజెక్టుల కోసం ఆమెని అడుగుతున్నారు. అయితే ఆమె మాత్రం మంచి సబ్జెక్ట్ కోసం ఎదురుచూస్తోంది. 'మనం నటించే సినిమాలు హిట్ కాకపోయినా ప్రేక్షకుల గుర్తుంచుకుంటే సరిపోతుంది' అంటోంది పాయల్.**



పరవశంగా కదిలి అతన్ని హత్తుకుంది.

ఇరువురూ పరిపూర్ణమైన దాంపత్య సుఖం అనుభవించారు. కొద్దిసేపయ్యాక నిద్రపడుతుండగా అతనికి ఓ విషయం జ్ఞాపకం వచ్చింది.

సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చాక అల్మరాలో పుస్తకాలు సర్దుతుండగా తనకంట పడిన నోట్ బుక్ గుర్తొచ్చింది.

''గౌరీ! నిద్రపోతున్నావా?'' అడిగాడు నెమ్మదిగా.

''ఊహు'' అంది కళ్ళు తెరవకుండానే.

ఆమెను ఓ మాట అడగాలనిపించింది. గతంలో ఎన్నడూ అడగని ప్రశ్న అది!

''నీ వైవాహిక జీవితం ఎలా గడుస్తుందో పెళ్ళికి ముందు ఎవరైనా చెప్పారా?'' అడిగాడు.

కళ్ళు తెరిచింది.

''ఎందుకలా అడుగుతున్నారు?'' ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

''ఊరకనే'' నవ్వాడు.

కొద్ది క్షణాలు ఆలోచించింది.

''నేను తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు ఇంటికి ఒక సాధువు వచ్చాడు. ఆ రోజు ఉగాది పండుగ. మా ఇంటి అరుగుమీద కూర్చున్నాడతను. భోజనం చేస్తాడేమో అడగమన్నది అమ్మ. నేను అడిగితే సరే నన్నాడతను. అరటి ఆకు వేసి నేను వడ్డిస్తే తృప్తిగా తిన్నాడు. వెళ్ళబోయే ముందు నా ముఖంలోకి పరిశీలనగా చూసి అమ్మతో చెప్పాడు..'' ఒక నిముషం ఆగింది.

''ఏమని?'' శివరామ్ ఆసక్తిగా అడిగాడు భార్య ముంగురులు సరిచేస్తూ.

''ఈ అమ్మాయికి యోగ్యుడైన అనుకూలుడైన భర్త లభిస్తాడు. ఇరవయ్యవ యేట వివాహం జరుగుతుంది. ఇద్దరు మగబిడ్డలు కలుగుతారు. జీవితం ప్రశాంతంగా గడిచిపోతుంది అని చెప్పాడు. కానీ ఆ మాటలు నేను పెద్దగా పట్టించుకోలేదు. మన పెళ్ళి ప్రపోజల్ వచ్చినప్పుడు పెద్దవాళ్ళు జాతకాల గురించి మాట్లాడుకున్నారు. కానీ వివరాలు నాకు తెలియదు'' అంది.

భార్య మాటలకు నవ్వాడతను.

''పెళ్ళయిన ఇంత కాలానికి

మీరు ఈ మాట అడగడం ఆశ్చర్యంగా ఉంది'' అందామె.

''సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చాక అల్మరాలో పుస్తకాలు సర్దుతుండగా నా జాతకం రాసిన నోట్ బుక్ కనిపించింది. నా తొమ్మిదవ ఏట మా తాతయ్య ఒక జ్యోతిష్కుడి చేత రాయించిన పుస్తకం అది. మొన్నామధ్య బామ్మ కాకినాడ నుండి వచ్చినప్పుడు ఆ పుస్తకం తెచ్చి జాగ్రత్తగా ఇచ్చింది. ఇందాక అది చూడగానే నాకు ఓ విషయం జ్ఞాపకం వచ్చి ఆ పేజీ తీసి చదివాను''

''ఆ పేజీలో ఏముంది?'' ఉత్సాహంగా అడిగింది.

''నాకు సుశయ్య యోగముందని అందులో రాసి ఉంది'' అతని మాటల్లో కొంటెదనం తొంగి చూసింది.

వెంటనే అర్థం కాలేదామెకు.

''అంటే ఏమిటి?'' అడిగింది.

''నా చిన్నతనంలో ఆ పుస్తకం చదివి సుశయ్య యోగం అంటే ఏమిటి అని మా తాతయ్యను అడిగాను. తర్వాత నీకే తెలుస్తుందిలే అని మీసాలచాటున గుంభనంగా నవ్వాడు తాతయ్య. బామ్మను అడిగితే నవ్వింది కాని సమాధానం చెప్పలేదు. ఒకటి రెండుసార్లు అడిగినా చెప్పకపోవడం వల్ల ఊరుకున్నాను. తర్వాత ఇక ఆ విషయం మరచిపోయాను. ఇందాక ఆ పేజీ మరోసారి చదివి నవ్వుకున్నాను. సుశయ్యా యోగం ఉంది. అనుకూలవతి అయిన భార్య లభించి ఆనందంగా జీవితం గడుపుతాడు అని రాసి ఉంది. చిన్నప్పుడు అర్థం కాని మాటకు తర్వాత అర్థం తెలిసింది. సుశయ్యా యోగం అంటే బెడ్ కంఫర్ట్ అని అర్థం'' వివరంగా చెప్పాడు.

నవ్వింది గౌరి.

మరో ఐదు నిమిషాల్లో గాఢ నిద్ర పట్టింది వారికి.

తెల్లవారు జామున నాలుగున్నర గంటలకు మెలకువ వచ్చింది శివరామ్‌కు.

అలారం పెట్టకపోయినా ప్రతి రోజూ ఆ సమయానికి మెలకువ వస్తుందతనికి. సమయపాలన పాటించే శివరామ్ రోజూ ఆ టైమ్‌కు మెలకువ వచ్చేటట్లు తన మైండ్‌ను ట్యూన్ చేసుకున్నాడు.

మంచం దిగబోతున్న అతనికి బెడ్ లైట్ వెలుతురులో కాలి దగ్గర ఏదో కనిపించింది.

చేతిలోకి తీసుకుని చూశాడు.

గౌరి కాళ్ళకు ధరించే వెండి పట్టీల్లో ఒకటి ఊడి మంచం మీద పడి ఉంటుంది బహుశ.

ఆమె కాలిని నెమ్మదిగా తన ఒడిలో పెట్టుకున్నాడు. గౌరికి నిద్రాభంగం కలగకుండా ఆమె కాలికి పట్టీ అమర్చడానికి ఒక నిముషంపాటు ప్రయత్నించాడు. అలవాటులేని పనికావడం వల్ల, సరిపడినంత కాంతి లేకపోవడం వల్ల అతని ప్రయత్నం ఫలించలేదు.

గౌరికి మెలకువ వచ్చింది.

భర్త చేతిలో ఉన్న కాలిని సున్నితంగా పక్కకు లాక్కుంది. అతని ఒడిలో తల పెట్టుకుని పడుకుంది హాయిగా. ముద్దుగారే గౌరి మోము చూస్తూ అలాగే కూర్చుండిపోయాడు.

ఆ నిశ్శబ్దం చాలా బావుంది.

రెండు నిమిషాల తర్వాత లేచింది.

అతని చేతిలో ఉన్న పట్టీ తీసుకుని కాలికి అమర్చుకుంది.

మరి కొద్దిసేపట్లో తలుపు తాళం వేసి ఇద్దరూ డాబా మీదకు వెళ్ళారు.

పండు వెన్నెలను, నక్షత్రాల అందాన్ని తిలకిస్తూ విశాలంగా ఉన్న డాబా మీద నలభై నిమిషాలసేపు వాకింగ్ చేశారు.

వాకింగ్ పూర్తయ్యాక కిందికి దిగి వెళ్ళారు.


స్నానం చేసి ఇంటిపనుల్లో నిమగ్నమైంది గౌరి.

పిల్లలను నిద్రలేపి వారి అవసరాలు చూస్తున్నాడు శివరామ్.

ఫిల్టర్ కాఫీ తయారుచేసింది గౌరి. ఇద్దరూ కాఫీ తాగారు. వంట పనులు చేయడంలో భార్యకు సహకరించాడు శివరామ్.

## ఏమైందో ఏమోగానీ..

**కొన్ని కొన్ని సంఘటనలు కాకతాళీయంగా జరుగుతుంటాయి. ఇప్పుడు అందాలభామ సిమ్రాన్ తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభమైందని చెప్పిందో లేదో వెంటనే ఆ సినిమా 'ఎవడైతే నాకేంటి?'లో ఆమె నటించడంలేదన్న వార్తలొచ్చాయి. పారితోషికం విషయంలో నిర్మాతకీ, ఈమెకీ మధ్య అభిప్రాయబేధాలు వచ్చినట్టు వినికిడి.**



భర్త సహకారంతో పనులు చకచకా పూర్తిచేసింది.

పిల్లలు స్కూలుకు వెళ్ళాక అతను కూడా ఆఫీసుకు వెళ్ళడానికి సిద్ధమయ్యాడు.

గౌరి నడుం చుట్టూ చేయి వేసి ఆమె ముఖంలోకి నవ్వుతూ చూసి బయటికి నడిచాడు.

అతని వెనుక బైక్ వద్దకు వెళ్ళి హాట్‌బాక్స్, వాటర్ బాటిల్ అందించింది.

భర్త కనిపించినంత దూరం చూసి లోపలికి నడిచింది.

బెడ్‌రూమ్ సర్ది శుభ్రం చేస్తుంటే రాత్రి అతను చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

సుశయ్యా యోగం తామిరువురి జాతకాల్లోను ఉంది కాబోలు అనుకుంది తనలో తాను నవ్వుకుంటూ.

సుశయ్యా యోగం అంటే తనువుల కలయికతో కూడిన బెడ్ కంఫర్ట్ మాత్రమే కాదు, మనసులు కలిసి అరమరికలు లేకుండా అవగాహనతో అర్థవంతంగా ఆనందంగా జీవించడం కూడా అనుకుంది సంతృప్తిగా.

★